Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 67 | Friday 07.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 67 | శుక్రవారం 07.02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్: 9440815774

### కేసీఆర్ ఆదేశాలతో కేంద్ర మంత్రిని...

## కలిశాం : కేటీఆర్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఆయన పలువురు నేతలను కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిశామని... యూజీసీ నిబంధనలను మార్చడంపై తమ అభ్యంతరాలను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని

మిగతా 2 లో

### విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా...

# విశ్వసనీయత ముఖ్యం

- భయపడో, రాజీపడో వెళ్లిపోతే ఎలాగని జగన్ ప్రశ్న
- ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని వ్యాఖ్య
- అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదన్న జగన్
- లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్న
- ఎవరినో ఒకరిని ఇరికించడం వాళ్లకు అలవాటేనని మండిపాటు
- నాణేనికి రెండో వైపు ప్రజలకు వివరించాలని మీడియా ముందుకు వచ్చాను
- చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమేనని అప్పుడే చెప్పా..

పూర్తి వివరాలు 2లో



### సునీల్ చెబితేనే...

## వచ్చారు...

### ఆకివీడు ఘటనపై రఘురామ



పశ్చిమగోదావరి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆకివీడులో పోలీసు స్టిక్కర్ వేసుకుని సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ అనుచరులు హల్‌చల్ చేసిన ఘటనపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఆకివీడులో నిన్న (బుధవారం) సాయంత్రం ఇన్నోవా కారులో పోలీసు అని స్టిక్కర్ వేసుకుని కొంత మంది వ్యక్తులు మున్సిపాలిటీ వద్ద గొడవ చేశారని అన్నారు. గుత్తికొండ వెంకట జోగారావు పేరు మీద ఆ కారు ఉందని.. సునీల్ కుమార్ చెబితే వాళ్ళు వచ్చినట్టు తాను తెలుసుకున్నానన్నారు. ఇంత విచ్చల విడిగా రౌడీయిజం చేయడానికి చూస్తే ఏం చర్యలు తీసుకుంటారని అన్నారు. సునీల్ కుమార్ అనుచరుడు జోగారావుపై చర్యలు

మిగతా 2 లో

### మంత్రులు పనితీరు..

# మెరుగుపరుచుకోవాలి

### ఇప్పుడు ఊరుకునేది లేదు.. మంత్రులకు సీఎం క్లాస్

### బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు... ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో వేరుగా భేటీ అయిన ముఖ్యమంత్రి.. పలు కీలక అంశాలను పేర్కొన్నారు. అందరూ గేర్ మార్చాలని.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు సీఎం. మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. మొదటి ఆరునెలలు పర్వాలేదని.... ఇక ఊరుకునేది లేదన్నారు. ఫైల్స్ క్లియరెన్స్‌లో సాక్షాత్తు ముఖ్యమంత్రి 3వ స్థానంలో ఉన్నారు. "శాఖలపరంగా ఇక మీరు పెర్ఫార్మెన్స్ పెంచాలి. అందరు గేర్ అప్ కావాలి. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చ్‌లో మన బడ్జెట్ వస్తుంది. ఢిల్లీలో వివిధ శాఖల్లో మిగిలిపోయిన బడ్జెట్ ఉంటుంది.. ఆ నిధులను మనం తెచ్చుకోవాలి" అని సూచించారు.

**ప్రజల నుంచి మంచి స్పందన... :**

సచివాలయం సిబ్బందిలో ఐదుగురికి ఎంపిక చేసి ఒక్కో మండలానికి ఒక్కొక్కరిని పెట్టుకోవాలని.. వీళ్ళకు ఒక ప్రొఫెషనల్ ఉంటారని.. వీళ్ళకు

మిగతా 2 లో



### ఆత్మహత్యలు కాదు...

### నట్టేటముంచినందుకు ...

## కాంగ్రెస్‌పై కొట్లాడుదాం

### ప్రజలకు హరీశ్ రావు పిలుపు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** లబ్ధిదారుల జాబితాలో తనపేరులేదని గ్రామసభలో పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించి ములుగు జిల్లా బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య(నాగేశ్వరావు) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీమంత్రి, బీఆసెస్ సీనియర్‌నేత హరిష్‌రావు విచారం వ్యక్తంచేశారు. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖం చాటేస్తే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పింది బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. నాగయ్యకు మంచి వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రయత్నించిందని కానీ దురదుష్టవశాత్తు నాగయ్య ప్రాణాలు వదిలారని పేర్కొన్నారు. తన చావుతోనైన అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబూతూ పురుగుల మందుతాగి, ఆసుపత్రి పాలైన నాగయ్య దుస్థితికి ప్రభుత్వమే కారణమని హరీశ్‌రావు అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని పేర్కొన్నారు. ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న

మిగతా 2 లో

### వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య...

## పరిష్కారం కాదు

### : సీపీఐ రామకృష్ణ లేఖ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. 2024-25 ఏడాదికి కేంద్ర ప్రభు త్వం ఏపీకి ఇచ్చిన నిధులకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో ఆయన కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రూ. 3,324 కోట్లు తగ్గిన మాట నిజమా? కాదా? అని ఆయన ప్రశ్నించారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది నిధుల రాక తగ్గిందని అన్నారు. వాస్తవాలను వెల్లడించకుండా ఏపీకి రూ. 3 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడం దారుణమని

మిగతా 2 లో

### వైసీపీ నాయకులే జగన్ మాటలకు...

## విస్తుపోతున్నారు




విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** జగన్ ఐదేళ్లు నేరస్తులతో పాలన చేశారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న విమర్శిం చారు. ప్రజలు జగన్ పాలన చూసి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ...రు.

మిగతా 2 లో

### పేద ప్రజలు అభ్యున్నతి కోసమే...

## మా కార్యక్రమాలు

న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** దేశ ప్రగతి గురించే ఎప్పుడూ తమ ఆలోచనలు ఉంటాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సబ్‌కాసాత్... సబ్‌కా వికాస్ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి దీన్ని ఆశించడం తప్పిదమే అవుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా రాజ్యసభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగించారు. రాష్ట్ర పతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా ఉందని, మనందరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దేశ ప్రగతి గురించే ఎప్పుడూ మా ఆలోచనలు ఉంటాయి. పేద ప్రజలు అభ్యున్నతి కోసమే మా

మిగతా 2 లో



## వైసీపీ నాయకులే జగన్ మాటలకు...

టీడీపీ కార్యాలయంలో బుద్దా వెంకన్న మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌పై బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ను మానసిక వైద్య నిపుణులకు చూపించాల్సిందిగా ఆయన భార్య భారతిని కోరుతున్నామని చెప్పారు. 30 సంవత్సరాలు తానే సీఎం అనే భ్రమలో జగన్ ఉన్నారని బుద్దా వెంకన్న విమర్శించారు. జగన్ ఓడిపోయి 7 నెలలు కాలేదు అప్పుడే భ్రమల్లో జీవిస్తున్నారని ఆక్షేపించారు. వైసీపీ నాయకులే జగన్ మాటలకు విస్తుపోతున్నారని అన్నారు. అధికారంలో ఉండగా కార్యకర్తలు జగన్‌కు కనీసం గుర్తింపు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి గంటల తరబడి మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ పాలనలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తప్ప ఎవరూ సంతోషంగా లేరని అన్నారు. ఇవాళ మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని బుద్దా వెంకన్న విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎవరి భూమి అయినా కబ్జాకు గురైందా? అని ప్రశ్నించారు. జగన్ హయాంలో రాష్ట్రమంతా కబ్జాలే అని ఆరోపించారు. జగన్‌ను ప్రజలు తిరస్కరించి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని చెప్పారు. దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రజల పక్షాన మాట్లాడాలని అన్నారు. జగన్ పాలనలో అసెంబ్లీలో మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మహిళలను గౌరవిస్తున్నామని, వైసీపీ నేతలా మాదిరిగా కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం లేదని చెప్పారు. మీడియా ముందుకు వచ్చి జగన్ అబద్ధాలు మాట్లాడవద్దని అన్నారు. జగన్ 2.0 అంటే ఆ 11 సీట్లు కూడా ఉండవని బుద్దా వెంకన్న విమర్శించారు.

## కేసీఆర్ ఆదేశాలతో...

అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తమ అభిప్రాయాలను యూజీసీకి కూడా తెలిపామని చెప్పారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయించిన నేతలకు సుప్రీంకోర్టు ఆదేశాలతో నోటీసులు జారీ అయ్యాయని... వారిపై అనర్హత వేటు పడాల్సిందేనని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు బయల్దేరుతామని తెలిపారు.

## జగన్‌కు అసెంబ్లీని ఎదుర్కొనే... ధైర్యం లేదు

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ కలలు కనడంలో ఇబ్బంది లేదని చెప్పారు. కలలను నిజం అనుకోవడంలోనే ఇబ్బంది ఉందన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లాగా మరో 15 ఏళ్లు కలలు కంటూ జగన్ ఉంటారని విమర్శించారు. జగన్ ఆ మాత్రం కలలు కనకపోతే ఆయనకు, కేడర్‌కు నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. మనస్సుకు సర్ది చెప్పుకోవడానికి , కేడర్‌కు నమ్మకాన్ని నింపడానికి జగన్ ప్రయాస పడుతున్నారని అన్నారు. జగన్ కలలు కల్లలుగానే మిగిలి పోతాయని విమర్శించారు. ప్రతిపక్ష హోదాపై గత శాసనసభలో ఏం చెప్పారో గుర్తుంచుకోవాలని అన్నారు. జగన్‌కు అసెంబ్లీనీ ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇలా మాట్లాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

**అసెంబ్లీ ప్రక్షాళన అయిపోయింది...**

ఇంకా కౌన్సిల్ ప్రక్షాళన మాత్రమే మిగిలి ఉందని ఎమ్మెల్సీ అశోక్ బాబు తెలిపారు. ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న నామినేషన్ ర్యాలీలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ వేదికగా చంద్రబాబును అవమానించిన తీరు, అసెంబ్లీ జరిగిన విధానాన్ని ప్రజలు గమనించారని అన్నారు. ఇది కౌరవ సభ రాను.. గౌరవ సభ అయితేనే వస్తానని చంద్రబాబు చెప్పడం.. ఆయనను నమ్మి ప్రజలు 164 సీట్లతో అత్యధిక మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు.

# మంత్రులు పనితీరు..

ఒక స్పెషల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. వీళ్లు జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. వాట్స్ ఆప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తుందని అన్నారు. రెగ్యులర్‌గా సర్వేలు చేయిస్తున్నానని.. అన్ని పథకాలపై ప్రజల నుంచి ప్రభుత్వానికి మంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు. దీనిని ఇంకా మరింత పెంచుకోవాలని చెప్పారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంకాక ముందే తల్లికి వందనం నిధులు వేస్తామని.. అలాగే డీఎస్సీ నియామకాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ద్రవ్యోల్బణంపై ఆర్థికశాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉన్న కమిటీ రెగ్యులర్‌గా మానిటరింగ్ జరిగాలన్నారు. దావోస్‌లో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఎనర్జీతో పాటు వివిధ అంశాలపై మంచి ఫీడ్ బాక్ వచ్చింది.. మన బ్రాండ్ ఇమేజ్ బాగుందని మంత్రులకు సీఎం చెప్పారు.

**ఆ భయం అక్కర్లేదు.. :**

అయితే యూఎస్ నుంచి తెలుగు వాళ్లు వెనక్కు పంపుతున్నారు కదా అని మంత్రులు ప్రశ్నించారు. అయితే భయం అక్కర్లేదని.. తెలుగు వాళ్లకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చని.. అందరికి వీసాలు ఉన్నాయని తెలిపారు. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా ఎవరికి వారు ఏజెన్సీల ద్వారా రిక్రూట్ చేసుకోమని సీఎం చెప్పారు. వైసీపీ అధికారంలోకి రాకముందు ఉన్న విధానాన్నే అనుసరించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు... ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం :** ఏపీ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఇకపై 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది. మొత్తం 21 అంశాలు ఏజెండాగా ఏపీ కేబినెట్ సమావేశం జరుగుతోంది. అలాగే దేశీయ తయారీ విదేశీ మద్యం, బీర్లు, ఎఫ్ఎల్- స్పిరిట్‌పై విధిస్తున్న అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ రివిజన్‌పై కేబినెట్‌లో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది మంత్రి మండలి. పలు ముఖ్యమైన అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చజరుగుతోంది. విశాఖ గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి గజాల వరకు అభ్యంతరం లేని భూముల నిర్మాణానికి క్రమబద్ధీకరణ చేయాలనే ప్రతిపాదనపై కేబినెట్‌లో ఆమోదం లభించింది. గతంలోనే అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి సవరణ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గాజువాకను ప్రత్యేకంగా తీసుకుని ఈ ప్రాంతంలో వెయ్యి గజాల వరకు కూడా సవరణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే పట్టాదారు పుస్తకం విషయంలో కూడా చట్టసవరణకు వచ్చిన ప్రతిపాదనకు సంబంధించి మంత్రిమండలి ఆమోద ముద్ర పడింది. ఇక ఏపీ నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎమ్ఎస్ఏఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. బడ్డి ఇండస్ట్రీలిస్టులకు అనేక ప్రోత్సహకాలు ఇచ్చారు. అయితే ఈసారి దాంట్లో స్వల్ప మార్పులు చేస్తూ కేబినెట్ ఆమోదించింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. పోలవరం నిర్వాసితులకు సంబంధించి గత టీడీపీ ప్రభుత్వంలో, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రెండు సార్లు నగుదును రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఓ వైపు పోలవరం నిర్మాణం జరుగుతుండగానే.. మరోవైపు పోలవరం నిర్వాసితులకు రిహబిలిటేషన్ చేసే విధంగా కేబినెట్‌లో చర్చించారు.

# జగన్ విధానాలతో ఏపీకి తీరని నష్టం



అమరావతి: ఓడిపోయాక కూడా వైసీపీ అధినేత జగన్ రెడ్డి ఆలోచన తీరులో ఏమాత్రం మార్పు రాలేదని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. శుక్రవారం తాను నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో కూటమి నాయకత్వం, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఇప్పటికే 3,46,000 పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారని ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలంటే కూటమికి మద్దతు తెలియజేయాలని అన్నారు. గత పాలనలో ఎంత నష్టం, కష్టం జరిగిందో అందరికీ తెలుసు.. ప్రజలు సైతం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. రాజకీయాల్లో ఎలాంటి విలువలు లేని ఏకైక వ్యక్తి జగన్ రెడ్డి మాత్రమేనని విమర్శించారు.. దాదాపు 16 నెలలు జైల్లో ఉండి బెయిల్‌పై బయట తిరుగుతున్నా ముద్దాయి జగన్ రెడ్డి మాత్రమేనని ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు. జగన్ వ్యవస్థలను అన్నిటిని నిర్వీర్యం చేసి విధ్వంసక పాలన సాగించారని మండిపడ్డారు. జగన్ రెడ్డి తన స్థితి ఏంటో తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద ఉంచిన ఘనత నీదే కాదా జగన్ రెడ్డి అని నిలదీశారు. జగన్ విధానాల వల్ల రాష్ట్రం 25 ఏళ్ల వెనక్కి వెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. విభజన తర్వాత నష్టపోయిన రాష్ట్రానికి గత చంద్రబాబు ప్రభుత్వం రాజధానిగా అమరావతిని చేసి, పోలవరం నిర్మాణానికి నిరంతరం కృషి చేసి.. పెట్టుబడులు తీసుకువచ్చారని గుర్తుచేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దిగిపోయే నాటికి ఏ ఒక్కటైనా అభివృద్ధి పని జరిగిందా అని ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు.

## పేద ప్రజలు అభ్యున్నతి కోసమే...

కార్యక్రమాలు ఉంటాయి. పదేళ్లుగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం. సబ్‌కాసాత్‌సబ్‌కా వికాస్ నినాదంతో ముందుకెళ్తున్నాం. ప్రజలు మమ్మల్ని మూడుసార్లు విశ్వసించారు. ఫ్యామిలీ ఫస్ట్ అన్నది కాంగ్రెస్ సిద్ధాంతం. నేషన్ ఫస్ట్ అనేది మా విధానం. దేశానికి ఎదురయ్యే సమస్యలను తెలివిగా పరిష్కరించాలి. ఇంతపెద్ద దేశంలో మాకు మూడోసారి అవకాశం దక్కిందంటే మా అభివృద్ధిని ప్రజలు అర్థం చేసుకున్నారు. అభివృద్ధి దిశగానే మా ప్రభుత్వ పథకాలన్నీ ఉంటాయి. మా హయాంలో సమయమంతా దేశ ప్రగతికోసం వినియోగిస్తున్నాం.దేశంలో చివరి వ్యక్తికి సంక్షేమం అందించడం మా లక్ష్యం అని మోదీ తెలిపారు. సుదీర్ఘ కాలంపాటు దేశాన్ని కాంగ్రెస్ పాలించింది. అంతపెద్ద పార్టీ ఒక కుటుంబానికే పరిమితమైంది. ప్రజల కళ్లకు గుంతలు కట్టి అధికారాన్ని నిలబెట్టుకున్నారు. అందుకే ఆ పార్టీలో సబ్‌కాసాత్... సబ్‌కా సాత్ వికాస్ సాధ్యం కాదు. దశాబ్దాలుగా ఓబీసీలు నిరాశతో కూరుకుపోయారు. ఓబీసీల ప్రతిపాదనలను కాంగ్రెస్ తిరస్కరించింది. ఓబీసీల ఇబ్బందులు, కష్టాలు మేం విన్నాం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికోసం 10శాతం రిజర్వేషన్లు తెచ్చాం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇబ్బందిలేకుండా 10శాతం ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇచ్చాం. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఓబీసీలు కూడా స్వాగతించారు. దివ్యాంగుల కోసం ఎన్నో ఉపాధి కల్పన కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ట్రాన్స్ జెండర్లకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తున్నాం. చరిత్రాత్మకమైన నారీశక్తి వందన్‌చట్టంకూడా చేశాం. కొత్త పార్లమెంట్ భవనంలో తొలినిర్ణయం... నారీ శక్తిగురించే అని మోదీ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు. ఎన్నికల్లో ఆయన్ని ఓడించేందుకు అనేక కుట్రలు చేసింది. అందుకు ఏం చేయకూడదో అన్ని చేసింది. భారతరత్న ఇవ్వకుండా అవమానించారు. కాంగ్రెస్ అంటే బంధుప్రీతి, అవినీతి చరిత్రలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ తప్పులే కనిపిస్తాయి అని ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## ఆత్మహత్యలు కాదు...



నాగయ్య కుటుంబంలో గ్రామసభల పేరిట నిప్పులు పోసింది. కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. భర్తను, తండ్రిని కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న భార్య, ముగ్గురు అడబిడ్డలను ఎవరు ఆదుకోవాలని ప్రశ్నించారు. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధిపోందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాలిక లేకుండా లబ్దిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితా విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేపింది కాంగ్రెస్‌పార్టీ అని హరీశ్‌రావు విమర్శించారు. దీంతోపాటు కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపికప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందోళన మొదలైందని అన్నారు. వందరోజుల్లో అరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తంకాదు, భస్మాసుర హస్తమని హరీశ్‌రావు మండిపడ్డారు. రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రాష్ట్ర ప్రజలారా... ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదామని పిలుపునిచ్చారు. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందామన్నారు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని ... ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు భరోసానిచ్చారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య...

అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 17 వేల కోట్ల అప్పులు ఉన్నాయని కేంద్రం చెపుతోందని... అలాంటప్పుడు కేవలం రూ. 11,500 కోట్ల ప్యాకేజీ ఇవ్వడం వల్ల సమస్య పరిష్కారం కాదని రామకృష్ణ అన్నారు. ప్లాంటును కాపాడుకోవడానికి శాశ్వత పరిష్కారం చూపించి, సొంత ఇనుము గనులు కేటాయించాలని కోరారు. సెయిల్ లో విలీనం చేయాలని ఆయన సూచించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆగదనే అనుమానాలు తమకు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు.

## సునీల్ చెబితేనే...



తీసుకోవాలన్నారు. అంబేద్కర్ మిషన్‌కు తనకు సంబంధం లేదని సునీల్ కుమార్ చెప్పగలడా అని ప్రశ్నించారు. నిన్న జరిగిన సంఘటనకు సునీల్ కుమార్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వాళ్ళ కారులో వచ్చి ప్రభుత్వ కార్యాలయంపై దాడి చేశారని.. సునీల్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఇక్కడ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. "నా కస్టోడియల్ కేసులో సునీల్ కుమార్ పార్టీ పెట్టుకున్నా నేను వదిలేది లేదు. నా హృదయానికి తెలిసి నేను ఏ తప్పూ చేయడం లేదు" అని రఘురామకృష్ణం రాజు స్పష్టం చేశారు. కాగా... పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ ఫోటోలు కలకలం రేపాయి. కారుపై సునీల్ కుమార్ ఫోటోతో ఆయన అనుచరులు హల్‌చల్ చేశారు. ఆకివీడులో కోర్టు అనుమతులతో అధికారులు ఆక్రమణలు తొలగిస్తున్నారు. ఆక్రమణదారులకు మద్దతుగా ఘర్షణ సృష్టించేందుకు సునీల్ కుమార్, అంబేద్కర్ ఫోటోలతో పాటు పోలీసు స్టిక్కర్లతో సునీల్ కుమార్ అనుచరులు ఆకివీడులో తిరుగుతున్నారు. విషయం తెలిసిన పోలీసులు... వివాదం తలెత్తే అవకాశం ఉండటంతో వెంటనే అప్రమత్తమయ్యారు. మరోవైపు రఘురామకృష్ణరాజు నియోజకవర్గం కావడం, రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ కుమార్ కీలకంగా ఉండటంతో అలర్ట్ అయిన పోలీసులు కారుతో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

## విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా...

# విశ్వసనీయత ముఖ్యం

ఆమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ : :** వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సీఎం జగన్ ఈరోజు స్పందిస్తూ... బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని జగన్ అన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో లేదా రాజీపడో వెళ్లిపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళు కష్టపడితే మన సమయం వస్తుందని అన్నారు. విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా విశ్వసనీయత ముఖ్యమని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదని జగన్ అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యే విషయంలో కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై వాళ్లు ఏం చేసుకున్నా వాళ్ల ఇష్టమని అన్నారు. ఎదురెదురుగా ఉండి కొట్టుకోవడం ఎందుకని అన్నారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంపై కోర్టుకు అసెంబ్లీ స్పీకర్ సమాధానం చెప్పాలని డిమండ్ చేశారు. లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం? అని జగన్ ప్రశ్నించారు. మిథున్ తండ్రి పెద్దిరెడ్డి ఏ శాఖకు మంత్రి? ఆయనకు లిక్కర్ కు ఏం సంబంధమని అడిగారు. ఎవరినో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం వాళ్లకు అలవాటేనని విమర్శించారు.

**నాణేనికి రెండో వైపు ప్రజలకు వివరించాలని మీడియా ముందుకు వచ్చాను : జగన్ :**

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు పూర్తయిందని మాజీ ముఖ్యమంత్రి జగన్ గుర్తుచేశారు. ఈ తొమ్మిది నెలల కాలంలో ప్రభుత్వం చెప్పుకుంటున్న గొప్పలకు సంబంధించి నాణేనికి రెండో వైపు ప్రజలకు వివరించాలని మీడియా ముందుకు వచ్చినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే తన లక్ష్యమంటూ చంద్రబాబు ప్రచారం చేశారని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో సంపద సృష్టి నిజమేనని, అయితే అది చంద్రబాబు జేబులోనే జరిగిందని జగన్ తీవ్రంగా మండిపడ్డారు. ఢిల్లీలో కేజ్రీవాల్ చేయలేని పనిని ఏపీలో చంద్రబాబు విజయవంతంగా చేసి చూపించారని ఎద్దేవా చేశారు. మద్యం షాపులను ప్రైవేటీకరించే ప్రయత్నం చేసి కేజ్రీవాల్ జైలుకు వెళ్లారని చెప్పారు. అయితే, చంద్రబాబు మాత్రం కేంద్ర ప్రభుత్వాన్ని మేనేజ్ చేసి ఏపీలో మద్యం షాపులను విజయవంతంగా ప్రైవేటీకరించారని ఆరోపించారు. మద్యం షాపులకు టెండర్లు లేవు, లాటరీ విధానంలో తమ కార్యకర్తలకు కట్టబెట్టారని చెప్పారు. పోలీసుల సాయంతో మిగతా వాళ్లను బెదిరించి మద్యం షాపులన్నీ తమ కార్యకర్తలకే దక్కేట్లుగా చంద్రబాబు ప్రభుత్వం చక్రం తిప్పిందని ఆరోపించారు. మద్యం షాపుల కేటాయింపుల సందర్భంగా బెదిరింపులు, కిడ్నాప్ లు జరగడం జనం చూస్తూనే ఉన్నారని చెప్పారు. గ్రామాల్లో బెల్ట్ షాపులకు వేలం పాడడం తెలిసిందేనని, వేలంలో ఎక్కువ మొత్తం పాడిన వారికి బెల్ట్ షాపులు పెట్టుకోడానికి అనధికారికంగా అనుమతిచ్చారని విమర్శించారు. ఇలా బెల్ట్ షాపులు పెట్టుకున్న వారు ఎంఆర్పీ కన్నా ఎక్కువ రేటుకు అమ్మడం మన కళ్ల ముందే జరుగుతోందని జగన్ తెలిపారు. మద్యం షాపులు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంటే ఈ సొమ్మంతా ప్రభుత్వ ఖజానాకే చేరేదన్నారు.

**కాంట్రాక్టులలో నీకింత, నాకింత.. :**

ప్రభుత్వం చేపట్టే పనులకు టెండర్లు పిలిచి, పనులు పూర్తయ్యాక కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించే పద్ధతికి కూటమి సర్కారు ప్రభుత్వం స్వస్తి పలికిందని జగన్ ఆరోపించారు. మొబిలైజేషన్ పేరుతో కాంట్రాక్టర్ కు ముందే చెల్లింపులు జరిపే పద్ధతి తెచ్చారని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పనులు ఇంకా ప్రారంభించకున్నా సరే కాంట్రాక్టులో పది శాతం చెల్లింపులు చేస్తోందని, అందులో 2 శాతం నీకు, 8 శాతం మాకు అంటూ ప్రభుత్వంలోని పెద్దలు పంచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విధంగా కాంట్రాక్టులలో నీకింత, నాకింత పద్ధతి కొనసాగుతోందన్నారు. వీటన్నింటితో రాష్ట్రంలో సంపద సృష్టి జరగడం కాదు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం ఆవిరవుతోందని జగన్ మండిపడ్డారు. ఇవన్నీ చూసి భరించలేక ఎవరన్నా నిలదీసే ప్రయత్నం చేస్తే రెడ్ బుక్ రాజ్యాంగంతో వేధిస్తున్నారని, హామీల గురించి అడిగిన వారిని వెటకారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**ఇసుక అమ్మకంలో స్కాం.. :**

వైసీపీ ప్రభుత్వ హయాంలో కంటే రెట్టింపు రేట్లకు ఇసుక అమ్ముతున్నారని జగన్ ఆరోపించారు. ఇసుక, మద్యం, ఫ్లై యాష్.. ఇలా అన్నీ మాఫియాలేనని విమర్శించారు. ప్రతీ నియోజకవర్గంలో, మండలంలో, గ్రామంలో పేకాట క్లబ్‌లు నడిపిస్తున్నారని చెప్పారు. ఇవన్నీ పెదబాబు, చిన్నబాబు ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంలో పెదబాబుకు ఇంత, చినబాబుకు ఇంత, దత్తపుత్రుడికి ఇంత అనే వ్యవహారం నడుస్తోందని చెప్పుకొచ్చారు.

**బాబు ష్యూరిటీ, మోసానికి గ్యారంటీగా.. :**

ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రజలకు సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలు ఇచ్చారని, ఇంటింటికీ బాండ్లు పంచారని జగన్ గుర్తుచేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే చొక్కా పట్టుకోండని ధీమాగా చెప్పారని అన్నారు. తొమ్మిది నెలల పాలన తర్వాత ఎన్ని హామీలు అమలయ్యాయి, ఆ మేనిఫెస్టో ఏమైందని నిలదీశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అన్న టీడీపీ ఎన్నికల నినాదం ఇప్పుడు 'బాబు ష్యూరిటీ మోసానికి గ్యారెంటీ' గా మారిందని జగన్ వ్యాఖ్యానించారు. మరి ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలని జగన్ నిలదీశారు.

**చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమేనని అప్పుడే చెప్పా : జగన్ :**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబును నమ్మొద్దని ప్రజలకు ఎంతగానో విజ్ఞప్తి చేశానని, చంద్రబాబును నమ్మడమంటే పులి నోట్లో తలపెట్టడమేనని చెప్పినట్లు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపడమేనని చెప్పినట్లు గుర్తుచేశారు. గురువారం ఉదయం జగన్ మీడియా ముందుకు వచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో ఒక్క సంవత్సరం జరిగిన ఒడిదుడుకులను తీసుకుని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేశారని చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలలలోనే ఏపీలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు. అప్పులు చేయడంలో చంద్రబాబు సర్కారు అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని విమర్శించారు. ఈ తొమ్మిది నెలల కాలానికి బడ్జెటరీ అకౌంట్ అప్పులే రూ.80 వేల కోట్లని జగన్ వివరించారు. అమరావతి పేరుతో రూ.52 వేల కోట్లు, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయి ద్వారా రూ.8 వేల కోట్లు, ఏపీఎండీసీ ద్వారా రూ. 5 వేల కోట్లు.. మొత్తంగా రూ. 1.45 లక్షల కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. మరి ఇన్ని అప్పులు చేసిన ప్రభుత్వం ఎన్ని బటన్ లు నొక్కిందని, ఎంతమంది పేదలకు డబ్బు పంచిందని జగన్ నిలదీశారు.

**వైసీపీ ప్రభుత్వ పథకాలకు బ్రేక్ :**

తమ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మత్స్యకార భరోసా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, జగనన్న చేదోడు, లా నేస్తం, రైతు భరోసా, వసతి దీవెన తదితర పథకాలకు కూటమి సర్కారు మంగళం పాడిందని జగన్ ఆరోపించారు. ఆ పథకాలను నిలిపివేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక వలంటీర్లను ఎలా మోసం చేసిందో చూశామని, కొత్తగా ఉద్యోగాలు కల్పించలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.6 లక్షల మంది వలంటీర్లతోపాటు బెవరేజెస్ లోని 18 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. పీఆర్సీ చైర్మన్ తో బలవంతంగా రాజీనామా చేయించిన చంద్రబాబు సర్కారు.. ఐఆర్ పేరుతో ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా మూడు డీఏలు పెండింగ్ లోనే ఉన్నాయని ఆరోపించారు. ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. ఆర్థిక విధ్వంసం అంటే ఇదేనని జగన్ చెప్పారు. చంద్రబాబు చెప్పిన అబద్ధాలను, చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామని జగన్ తెలిపారు.

## నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా.....
## ఎంపీటీసీ సభ్యురాలు ఎన్. రాధిక పురంధర్ రెడ్డి



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: వైసీపీ జీడీనెల్లూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా వెదురుకుప్పం ఎంపీటీసీ సభ్యురాలు ఎన్. రాధిక పురంధర్ రెడ్డి నియమితులైన నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి, సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు పేట ధనంజయులు రెడ్డి, బట్టే సుబ్రహ్మణ్యం, బత్తల చిరంజీవి రెడ్డి, మరకాలకుప్పం రామయ్య, పుత్తూరు భాస్కర్ రెడ్డి, పేట రమేష్ రెడ్డి, పుత్తూరు మోహన్ రెడ్డి, పేట నీరజా రాధాకృష్ణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వాసు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంతులకు నోచుకోని......
## వీకోట ఆర్టీసీ బస్టాండ్ టాయిలెట్స్



వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి 06: వీకోట లోని ఆర్టీసీ బస్టాండ్ లో గల మరుగుదొడ్లకు గత నెలలో ఆగమేఘాలపైన విద్యుత్ లైట్ల మరమ్మతులు చేపట్టి బలుపులు వెలిగించినారు. కానీ ఆ వెలుగులు మూడునాలకే పరిమితమై ప్రస్తుతం మరుగుదొడ్లు చీకటి లో ఉన్నాయి. మరుగుదొడ్డికి పోవడానికి మహిళలు, చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సంబంధిత ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులకు గురైన విద్యుత్ వైర్లు, బల్బులను సరిచేసి.... విద్యుత్ బల్బులు వెలిగే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## 32 పంచముఖ రుద్రాక్షల ......
## బంగారు హారం వితరణ




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఉన్న మేధా గురుదక్షిణామూర్తి స్వామి వారికి చైతన్య విద్యా సంస్థల చైర్ పర్సన్ డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి సుమారు 8లక్షల విలువ గల 32 పంచముఖ రుద్రాక్షల బంగారు హారాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఆధ్వర్యంలో విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి,ప్రోటోకాల్ ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి,ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## షీ దివ్య యోగ విద్యాలయం ఆధ్వర్యంలో.....
## యోగ యాత్ర

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: అన్నమయ్య జిల్లా పీలేరు సి.దివ్య యోగ కార్యక్రమంలో భాగంగా శనివారము సాయంకాలము 5 గంటల నుండి 6 గంటల వరకు సర్వైకల్ క్యాన్సర్ పై పీలేరులోని ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మమత లక్ష్మీ శ్రీనివాస్ మరియు అశ్విని హాస్పిటల్స్ నుండి అశ్విని రెడ్డి,మహిళలకు అవగా హన కల్పించి హెచ్ పి వి వ్యాక్సిన్ వేసు కోవడం ద్వారా ఏ విధంగా సర్వైకల్ క్యాన్సర్ ను అరికట్టగలము అని తెలియ జేస్తారని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి మరియు లీగల్ అడ్వైజర్ డాక్టర్ రాయల సుధాకర్ రాయలు పత్రికా ముఖంగా తెలియజేశారు.అలాగే సాయం కాలం ఆరు నుండి ఏడు గంటల వరకు విజయవాడ నుండి విచ్చేస్తున్న ప్రముఖ యోగ మరియు ఆయుర్వేదం నిపుణులు డాక్టర్ మాణిక్యేశ్వరరావు గారిచే యోగ అండ్ స్ట్రెస్ మేనేజ్మెంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వర్క్ షాప్ జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంకాలము ప్రపంచంలోనే మొట్టమొదటి యోగ యూనివర్సిటీ స్వామి వివేకానంద యోగా అనుసంధా నసంస్థ మరియు షీ సంస్థ నిర్వహించిన వై.ఐ.సి యోగ ఇన్స్ట్రక్టర్ కోర్స్ మూడవ బ్యాచ్ విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సర్టిఫికెట్స్ ను యోగా ఇన్స్ట క్టర్ల కి ప్రధానం చేయడం జరుగుతుంది అని తెలియజేశారు.అలాగే ఆదివారము తల కోనలో ప్రణవ ప్రాణాయామం పై శాస్త్రీయ వివరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రణవ ప్రాణాయామ సాధన నిర్వహిస్తా మని వివిధ రకాలుగా ఓంకారాన్ని ఉచ్చరిం చడం ద్వారా వివిధ రకాల జబ్బులు ఏ విధంగా తగ్గుముఖం పడతాయో వివరిం చడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని షీ సంస్థవారు కోరారు.

## ఎన్.సి.సి విద్యార్థుల క్యాంప్ ఫైర్



గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 06: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ద్రావిడ యూనివర్సిటీ ఎన్.సి.సి విభాగం ఆధ్వర్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ విసి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రారు ఆచార్య కిరణ్ కుమార్ లు హాజరయ్యారు. ఎన్ సి సి విభాగంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి విద్యార్థులు, పరిశోధక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బొమ్మయపల్లి పంచాయతీ అభివృద్ధిలో తగ్గేదిలే
## ప్రజలకు ఏ అవసరమొచ్చినా సేవ చేయడంలో తగ్గేదిలే.. సర్పంచ్ గోవింద్



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి06: బొమ్మయ్యపల్లి పంచాయతీలో ప్రజలకు కష్టం వచ్చిందని తెలిస్తే చాలు ఎక్కడఉన్నా ఎన్ని పనులు ఉన్నా అతి వేగంతో వచ్చే ఆ పంచాయతీలో ప్రత్యక్షమై పోతాడు. బొమ్మయ్య పల్లి సర్పంచ్ గోవింద్... బొమ్మ య్య పల్లి పంచాయతీలో త్రాగునీరు కోసం సుమారు 13 బోర్లు వేయడంతో ఆ పంచా యతీలో ఉన్న గ్రామాలు త్రాగునీరు ఇబ్బం దులేకుండా త్రాగునీరు అందిస్తున్నారు. అలాగే దేవళంపేట లో డ్రైనేజీ నీళ్లు రోడ్డు పై వెళ్తుంటే వెంటనే డ్రైనేజీ నిర్మించారు. దేవళంపేట లో అధ్వానంగా ఉన్న పారి శుధ్యన్ని జెసిబి ద్వారా శుభ్రపరిచారు. ఆ పంచాయతీలో ఉన్న గ్రామాలకు ప్రతి విద్యుత్ స్తంభానికి ఒక విద్యుత్ లైట్ ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉన్న త్రాగు నీటి ట్యాంక్ ప్రతి నెలకు ఒకసారి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచి గ్రామస్తులకు స్వచ్ఛ మైన త్రాగునీరు అందిస్తారు.. అలాగే తెల్ల గుండ్లపల్లి గ్రామంలో త్రాగునీరు మోటారు మరమ్మతుకురావడంతో వెంటనే నూతన మోటారు ఏర్పాటు చేశారు అలాగే రాత్రి బొమ్మయపల్లి దళిత వాడుకో నూతన బోరు వేయడంతో సుమారు నాలుగు ఇంచిల త్రాగునీరు పుష్కలంగా రావడంతో గ్రామస్తులు సర్పంచ్ గోవిందు సేవ పట్ల హర్షం వ్యక్తం చేశారు.అలాగే మద్రిపల్లి గ్రామంలో గతంలో చెరువులో బోరు వేయడంతో అది మరమత్తురావడంతో ఆ గ్రామానికి మరల నూతన బోరు వేసి ఆ గ్రామానికి త్రాగునీరు అందించనున్నారు. పంచాయతీలో ఉన్న గ్రామాల్లో మురుగు నిలవ లేకుండా చేయడమే కాకుండా బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచారు.ఇలా ప్రజలకు ఏ అవసరం వచ్చిన వారితో సేవాభావంతో సేవ చేయడంతో సర్పంచి గోవిందును పంచాయతీ ప్రజలు అభినందించారు.

## బిసిల ప్రధాన శత్రువు జగన్ రెడ్డి డా.యం.ఉమేష్ రావు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి06: శ్రీకాళహస్తి తరతరాలుగా అణచి వేతకు గురవుతూ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా,రాజకీయంగా అభివృద్ధి చెందుతున్న వెనుకబడిన కులాల ప్రధాన శత్రువు జగన్ రెడ్డి అని బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.సమాజంలో తీవ్రమైన అణచివేతకు గురైన బిసి వర్గాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమం,అభివృద్ధి కార్యక్ర మాలను అడ్డుకోవడమే లక్ష్యంగా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ,అతని సైకో బృందం పనిచేస్తు న్నదని ఉమేష్ ఆరోపించారు.గీత కార్మికులకు ప్రత్యేకంగా పది శాతం మద్యం షాపులను కేటాయించడాన్ని జీర్ణించుకోలేని వైసిపి పెద్దలు, ఓర్వ లేని తనంతో హైకోర్టులో పిటిషన్లు వేసి అడ్డుకోవడానికి ప్రయత్నించడం జగన్ రెడ్డి యొక్క జాత్యహంకార ధోరణిని తెలియజేస్తున్నదని ఉమేష్ దుయ్యబట్టారు. స్థానిక సంస్థ లలో చంద్రబాబు నాయుడు హయాంలో 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను, తను అధికారం చేపట్టిన తరువాత 24 శాతానికి కుదించి సుమారు 16,000 పైచిలుకు పదవులను బిసి లకు దూరం చేసిన బిసి ద్రోహి జగన్ రెడ్డి అని ఉమేష్ ఆరోపించారు. బిసి లను,బిసి నాయకత్వాలను అటు రాజకీయంగాను, ఇటు ఆర్థికం గాను అణచివేసే ధోరణిని జగన్ రెడ్డి మాను కోవాలని ఉమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం,అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగు దేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్ర శేఖర్,మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ భాషా,పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు సునీల్, బిసి విభాగం నాయకులు భాస్కర్,మణి,శివ, సులేమాన్,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

### దళిత మాజీ సర్పంచ్ పై దాడి చేసిన.....
# పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలి.



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి06: పలమనేరు పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయము నందు అధ్యక్షులు డి.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సంఘటనపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు సోమశేఖర్,మహిళా నాయకురాలు సరస్వతి మాట్లాడుతూ రోజురోజుకు దళితులపైన,మహిళలు, చిన్నారు లపై విపరీతమైన దాడులు జరుగు తున్నాయని వాటిని నివారించ డంలో ప్రభుత్వాలు, అధికారులు పూర్తిగా విఫలమైనారనడానికి దళితుల పైన జరుగుతున్న దాడులే నిదర్శనం అన్నారు. కేవీబి పురం మండలం, మఠం గ్రామం వద్ద దళిత వెంకట య్యకు ఎంఏ రాజుల కండ్రిక రెవెన్యూ దాఖలాలో సర్వే నెంబర్ 428/2 లో 1.39 సెంట్లు వ్యవసాయ భూమి ఉందని, సదరు భూమి పక్కనే ఉన్న పెత్తం దారి సుదర్శన్ ఎలాగైనా వెంకటయ్య భూమిని కాజేయాలనే కుట్రతో గత కొంత కాలంగా వెంకట య్యతో సుదర్శన్ గొడవ లు పడుతు న్నాడని తెలిపారు. గుర్రం. సుబ్రమణ్యం మాట్లాడుతూ పెత్తందారి సుద ర్శన్ దౌర్జన్యాలను తట్టుకోలేక దళిత వెంకటయ్య భూమికి సంబంధించి కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొచ్చినా సుదర్శన్ ఆగడాలు ఆగకపో వడంతో విధి లేక మండలతహసిల్దార్ కు మొరపెట్టు కున్నాడనే కుట్రతో మరల పెత్తందారి సుదర్శన్ దళిత దంపతులపై దాడికి పూనుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి దాడికి పాల్ప డిన పెత్తందారిని కుటుంబీకులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల,రాజా, ఆనంద్, గంగప్ప,బుజ్జి, శ్రీనివాస్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధలు తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి06: పలమనేరు అప్పు తీసుకున్న పాపానికి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పలమనేర్ మున్సిపాలిటీ గంటాపూర్ కాలనీలో జరిగింది. వివరాల్లోకెళ్తే ఎం. షౌకత్ అలీ (41) వృత్తిరీత్యా లారీ డ్రైవర్ గా పనిచేస్తు న్నాడు. తన సొంత ఇంటి నిర్మాణం కొరకు గంటాఊర్లో వడ్డీ వ్యాపారస్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేశాడు. అంతేకాకుండా పలమనేరు పట్టణంలో ఉన్న కొన్ని మైక్రో ఫైనాన్స్ సంస్థల నుండి కూడా లోన్ తీసుకోవడం జరిగింది.గత మూడు నెలలుగా అనారోగ్య సమస్య వల్ల ఈఎంఐ లు, వడ్డీలు కట్టడం నిలిపివేశారు. అనారోగ్య సమస్య ఉందని చెబుతున్న కూడా లోన్ రికవరీ ఏజెంట్లు పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇంటి వద్దకు వచ్చి బూతు పురాణాలతో ఈఎంఐ కట్టవలసిందిగా పళ్ళు మార్లు ఇబ్బంది పెడుతూ వచ్చారు. ఒకపక్క లోన్ వాళ్ళు మరో పక్క వడ్డీ వ్యాపారస్తులు నానా ఇబ్బందులకు గురి చేస్తూ ఉంటే అవ మానం భరించలేక గురువారం ఉదయం 10.30 గంటలకు తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పలమ నేరు పోలీసులు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అధిక వడ్డీలకి ఇస్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆత్మహత్య చేసుకున్న యువ కునికి తగిన న్యాయం చేయాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

# నులి పురుగుల నివారణ మనందరి బాధ్యత..

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: విద్యార్థులలో నులిపురుగుల నిర్మూలన అందరి బాధ్యత నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం మండల ప్రజాపరిషత్ కార్యా లయం శ్రీరంగరాజపురం నందు నిర్వహిం చడమైనది సదరు కార్యక్రమంలో ప్రధానం గా అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక, ప్రాథమి కోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించుచున్న విద్యార్థులలో నులిపురుగులు నిర్మూలన అందరి బాధ్యత అనే కార్యక్రమం పై సమావేశం నిర్వహించడం అయినది, ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నకు సంబంధించి గోడపత్రికల ను జె మోహన్ మురళి ఎంపీడీవో, ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికా రులు గిరి మరియు బాలసుబ్రమణ్యం రెడ్డి మండల విద్యాధికారి అరుణాచలం రెడ్డి మరియు సబర్మతి కలిసి ఎంపీడీవో కార్యా లయంలో గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది, ఇప్పటికే అన్ని పాఠశాలలకు నులిపురుగుల నివారణ నిమిత్తం ఆల్బెండ జోల్ మాత్రలు సరఫరా చేయడం జరిగింది, ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడు తూ ఉపాధ్యాయులు అంగన్వాడి కార్య కర్తలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది. ఏఎన్ఎమ్ లు మొదలైన వారి సమన్వ యం తో కార్యక్రమాన్ని విజయవంతం చేయవలెనని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గంగాదేవి శ్రీనివాసులు రెడ్డి వైష్ణవి తదితరులు పాల్గొనడం జరిగింది,



## ఒక్క లక్ష యాభైవేల విలువచేసే .....
## ఉచితంగా సామాగ్రి పంపిణీ




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలంలో పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సౌకర్యార్థం. శ్రీకాళహస్తి ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ లిమిటెడ్ ముంబై వారు సి ఎస్ ఆర్ ప్రోగ్రాం ద్వారా పాఠశాలకు అవసరమైన దాదాపు ఒక్క లక్ష యాభైవేల విలువచేసే కుర్చీలు, టేబుల్స్, బీరువాలు ,వాటరు ఆర్వో సిస్టం. విద్యార్థులకు అవసరమైన అట్టలు , జామెంట్రీ బాక్సులు, సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు .ఈ సంస్థ ఇండియాలో ఏడు రాష్ట్రాలలో హౌసింగ్ లోన్ ద్వారా పేద ప్రజలు రుణ బాధలను తీరుస్తూ. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది. సంస్థ సీఈఓ. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రవల్కర్. మోహన్, మురళి, శివ. ముఖ్య అతిథి తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో దాత శ్రీకాంత్ రావల్కర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మెరుగ్గా రాణించి ఉన్నతమైనటువంటి స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవయ్య, స్రవంతి. గీత పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ ....
## అన్నదానం కార్యక్రమం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 30 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్ర శేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరం జీవి,వెంకటరమణ యాదవ్,లక్ష్మణ్, శీను, గిరీష్ కుమార్, హేమంత్ కుమార్, ప్రదీప్ కుమార్,మనీ,ముని చంద్ర,వెంకటేష్, ఓం కార్,ప్రభాకర్,హనుమంత్,నాగార్జున, చందు,హరికృష్ణ,వెంకటేష్,ప్రతాప్ యాదవ్,వెంకటయ్య,కల్లిపూడి వెంకటేష్. వీర మహిళలు, శారద, గాయత్రి, బత్తేమ్మ, సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పీలేరులో ఘనంగా.....
## శ్రీనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగు దేశం పార్టీ ప్రముఖ నాయకులు,ఆర్టీసీ ఎంప్లా యిస్ యూనియన్ డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని యల్ల మంద క్రాస్, కోటపల్లి, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా పలు చోట్ల బాణసంచాలు పేల్చి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలుచోట్ల కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం చేశారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎన్నో పదవులు చేపట్టాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్య కర్తలు,అభిమానులు,అనుబంధసంఘాలు, మహిళలు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.

## రాళ్లబూదుగూరుసచివాలయ కార్యాలయంలో.....
## నేడు చెత్తబుట్టల పంపిణీ

శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి06: శాంతిపురం మండలం రాళ్ళ బూదుగురు పంచాయతీ నందు పారిశుభ్రత పెంపొందించడం కోసం శు క్రవారం ఉదయం 11గ0.,లకు పంచాయతీ సచివాలయం నందు చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని సర్పంచ్ లక్ష్మీ మురుగేష్, పంచాయతీ కార్యదర్శి స్వాతి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని ఈ సందర్భంగా వారు కోరినారు.

## రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని..... తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టండి

: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 06: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓ లు,మున్సిపల్ కమిషనర్లు,ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ, డిఈ ఈ, ఏఈఈ, ఈఓ పిఆర్డి లతో సమావేశం ఏర్పాటు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా ప్రతి మండలంలో ప్రస్తుతం ఉన్న నీటి వనరులను గుర్తించి వాటి స్థితిగతుల కు సంబంధించి ఫిబ్రవరి 01 నుండి మార్చి 15 వరకు జరుగుతున్న సర్వేలో బోర్ వెల్స్, చేతి పంపుల నిర్వహణ పూర్తి వివరాలను పక్కాగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివే దికను అందజేయలని ఆదేశించారు. ఎంపి డిఓలు, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధి లో తాగునీటి సరఫరాకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సంబంధిత సిబ్బంది ద్వారా తెలుసుకోవాలన్నారు. మండల స్థాయిలోని సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేసి ప్రతి పంచాయతీ వారీగా పని చేస్తున్న బోర్ల వివరాలు, రిపేర్ లో ఉన్న బోర్లు, చేతి పంపులు, డీపెనింగ్ కు అవకాశం ఉన్న బోర్ల వివరాలు, ఇది వరకు ట్రాన్స్ పోర్టేషన్ చేస్తున్న గ్రామాలు, టై అప్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న గ్రామాల పూర్తి వివరాలను



సవివరంగా సేకరించడం ద్వారా తాగునీటి ఎద్దడి నివారణకు తీసుకోవలసిన చర్యల పై పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేసేందుకు అవకాశం ఉంటుందని, ఈ దిశగా అధికా రులందరూ సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. పంచయతీ సెక్రెటరీలు వారి గ్రామ పరిధిలో ఉన్న నీటి వనరులు కలు షితం కాకుండా సురక్షితమైన త్రాగునీరు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టాల న్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా రక్షిత మంచి నీటి ట్యాంక్ ను నెల రోజుల కు ఒకసారి శుభ్రం చేయాలని, ఇందుకు సంబంధించి గూగుల్ ఫోటోలను ఎంపిడి ఓలు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా తనిఖీ చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓలు, మున్సిపల్ స్థాయిలో కమిష నర్లు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాలు, వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలు సమాచారాన్ని పొంది తద్వారా వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానం గా కలుషిత నీటిని తాగడం వలన అనేక వ్యాధుల బారిన ప్రజలు పడేందుకు అవ కాశం ఉందని, దీనికి సరియైన పరిష్కారం గా సురక్షితమైన తాగునీటి సరఫరానే ప్రధాన మార్గమని, ఈ దిశగా అధికారులు పని చేయాలన్నరు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ విజయ కుమార్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 13న బిగ్ మీటింగ్...

న్యూఢిల్లీ, : అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశంఅమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశం అవుతున్నారు.అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు దేశాల సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన.. విశ్వాసపూరిత భాగస్వామ్యానికి- భారత్ కట్టుబడి ఉందని ట్రంప్‌కు తెలిపారు మోదీ. భారత్-అమెరికా ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం కలసి పనిచేద్దామని ట్రంప్‌కు వివరించారు మోదీ.మోదీ, ట్రంప్ చర్చలపై వైట్‌హౌస్ అధికారిక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపై ఈ ఫోన్‌కాల్‌లో చర్చ జరిగిందని తెలిపింది. అలాగే రెండుదేశల మధ్య పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ మధ్య చర్చ జరిగిందని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఆ ప్రకటనలో వివరించింది. దీంతోపాటు అమెరికా తయారుచేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారు. మరోవైపు రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ జరిగింది. ఈ ఏడాది తొలిసారి భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఈ ఫోన్‌కాల్‌లో చర్చించారని వైట్‌హౌస్ వివరించింది.అయితే ఇప్పటికే అక్రమ వలసదారులపై అమెరికా కొరడా ఝుళిపించింది. అక్రమ వలసలపై మోదీ, సరైన నిర్ణయం తీసుకుంటారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో ట్రంప్- మోదీ బిగ్ మీటింగ్‌లో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది.

# వెనుకబడిన వర్గాలు విద్యనభ్యసించాలి

### రాజ్యాధికారం వైపు అడుగు లేయాలి- రాజ్యాంగ ఫలాలు అందుకోవాలి

### నేషనల్ బిసి సెమినార్లో- చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు, (ఢిల్లీ)చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు విద్యన భ్యసించినప్పుడే రాజ్యాధికారం వైపు అడుగులేసేందుకు అవకాశం దొరుకు తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లో లీడర్,జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. ఫలితంగా రాజ్యాంగ ఫలాలు అందుకునేందుకు అవకాశం దొరుకుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు పార్లమెంటులో ప్రాధాన్యత కల్పించాలి అనే అంశంపై గురువారం ఢిల్లీలోని ఆంధ్ర భవన్లో జరిగిన నేషనల్ బీసీ సెమినార్ లో బిసి సంఘం నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ... తమ హక్కులు, ప్రయోజనాల సాధన కోసం అన్ని సామాజిక వర్గాలు పోరాటం చేయ డంలో తప్పు లేదని.., అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని చెప్పిన చిత్తూరు




పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ.., విద్యు తోనే వాటిని సహకారం చేసుకోవచ్చునని చెప్పారు. దేశంలోని అన్ని వనరుల పై వెను కబడిన వర్గాలకు హక్కు ఉందనీ.., ఐక్యత తోనే వాటిని సాధించుకోవచ్చని ఆయన తెలిపారు.పార్లమెంటులో బీసీలకు ప్రాధా న్యత కల్పించాలని చేస్తున్న పోరాటాన్ని భారత ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందని.., బీసీలకు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని తాను ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించడమే కాకుండా.., వారికి అండగా నిలుస్తుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వ నారా చంద్రబాబు నాయుడు....

## కూటమి ప్రభుత్వనికి ధన్యవాదములు.. శ్రీధర్ యాదవ్

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 06: ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేబినెట్ ఆమోదం. చాలా చాలా సంతోషం గా అనందంగా ఉంది అని యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు బిసిల నెత్తిమీద పాలు పోశారు చంద్రబాబు గారు కేబినెట్ లో 34 శాతం రిజర్వేషన్ కల్పించాలి అని నిర్ణయించడం,అంతేకాకుండా ఎన్నికల ముందు మాకు జాతీయ బిసి సంక్షేమ సంఘం మన టీమ్ కి ఇచ్చిన హామీ నెరవేర్చరు బిసిలకు రక్షణ చట్టం గురించి మంత్రి వర్గం లో చర్చ, చట్టసభల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించండి, జనాభ దమాషా ప్రకారం, కులగణన గురించి కేంద్రనికి చంద్రబాబు లేకరాయడం మంత్రి వర్గం ఆమెదాం తెలపడం బడుగు బల హీన వర్గాల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు నాని శ్రీధర్ యాదవ్ తెలిపారు ఇది కచ్చితంగా బిసిలకు మంచి జరుగు తుంది పదవులు హెూదా వస్తాయి. బిసి జాతికి మంచి జరు గుతుంది ప్రభుత్వ నుండి వచ్చే పలాలు జాతికి అందుతాయ్ అని బీసీలు అందరు అనందం వ్యక్తం చేస్తున్నారు.ఇవి అన్ని చూస్తుంటే బిసిలకు చంద్రబాబు కూటమి ప్రభుత్వం భలంగా మంచి చేస్తున్నట్టు అని శ్రీధర్ యాదవ్ పేర్కొన్నారు.



## జిల్లా సచివాలయం లోని అన్ని కార్యాలయాలను..... పరిశీలించిన జిల్లా కలెక్టర్

అధికారులు,సిబ్బంది సమయ పాలన ఖచ్చితంగా పాటించాలి

ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి....

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 06: జిల్లా సచివాలయంలోని అన్ని కార్యాల యపు అధికారులు,సిబ్బంది సమయపా లన ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.గురువారం జిల్లా సచివాలయం లోని జ్యోతిరావు పులే భవన్,వివేకానంద భవన్,అంబేద్కర్ భవ న్ లోని అన్ని కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అన్ని కార్యా లయాలలోని అధికారులు,సిబ్బంది సమ యపాలన పాటిస్తూ కార్యాలయపు వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదే శించారు. సచివాలయం లోని 3 భవనాల్లో ఇది వరకే వివేకా నంద భవన్,జ్యోతి రావ్ పూలే భవన్ లకు పెయింటింగ్ చేయించ డం జరిగిందని,అంబేద్కర్ భవన్ లో కూడా పెయింటింగ్ చేయడం జరుగు తున్నదని, కార్యాలయపు పరిసర ప్రాంతా లను పరిశుభ్రం గా వుండేలా చూసుకో వడం ప్రతి ఒక్కరి భాధ్యత అని తెలిపారు. నిరుపయోగమైన వస్తువులను తొలగిం చాలన్నారు. ప్రతి సెక్షన్ లోనూ ఫైల్స్ ను సక్రమంగా ఉంచుకోవాలని,సరియైన రీతి లో భద్ర పరచు కోవాలని ఆదేశించారు. జిల్లా సచివాలయ ఆవరణం లో వాహనాల పార్కింగ్ కు షెడ్ ను నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఏ ఓ ను ఆదేశించారు..జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, తదితరులు పాల్గొన్నారు.






OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036